# మొదటి యోహాను పత్రిక యొక్క సంక్షేపము

## Overview of John's First Letter

దేవుని ఎదుట సంఘము తన ధైర్యమును తిరిగి కూడగట్టుకొనుటకు యోహాను సహాయ పడుతుండగా, యోహాను ఆత్మీయ మనస్సుతో మన మనస్సులను కలిపి ఇక ముందుకు మనలను సిద్ధపరచుకొనుట ఈ సంక్షేపము యొక్క గురి. మొదట ఏ పరిస్థితులను గూర్చి యోహాను వ్రాస్తు న్నాడో అతని దృక్పథము ప్రకారము మనము చూడవలసియున్నది; అనగా అతను ఆ పరిస్థితిని ఎలా చూచినాడో అలా చూడాలి. అప్పుడు మనము గ్రహీతల స్థానములో మనలను ఉంచుకొన గలము మరియు యేసు ప్రత్యక్షమైనప్పుడు, దేవునితో మన సహవాసములో యోహాను మన ధైర్యమును నిర్మించునట్లు చేయనిస్తాము (2 థెస్స. 1:5-10). "ప్రియుల" యొద్దనుండి క్రీస్తు విరోధులు "వెళ్ళిపోయిన" తరువాత యోహాను ఈ పత్రిక వ్రాసినాడు. సంఘము వారికేమి బోధింప బడినదో ఎరుగని అనిశ్చితిలో ఉన్నారు (1 యోహాను 2:18-25). యోహాను లాంటి క్రైస్తవుల ద్వారా వారికి బోధింపబడిన నిజమైన బోధలనుండి క్రీస్తు విరోధులు సంఘమును ఇంకా ప్రక్కకు లాగుటకు ప్రయత్నిస్తున్నారు (1 యోహాను 2:26, 27; 3:7; 4:1-6). అతడు యేసుక్రీస్తు వలన పరిశుద్ధాత్మద్వారా సత్యమును పొందియున్నాడు (యోహాను 16:12-15; అపొ.కార్య. 1:7, 8).

యాకోబు, పేతురు మరియు యోహానులు పత్రికలు వ్రాయుట కొరకైన తమ ఉద్దేశమును సాధించుటకు వివరించ కుండ కేవలము తెలియజేసిన వేదాంతములు, నైతికతలు మరియు అభ్యాసములు గ్రహీతలకు తెలుసని వారనుకొనినారు. గ్రహీతలకు తెలిసినది మనకు తెలియక పోయినట్లయితే, వారికి కలిగిన ఆ స్థాయి అవగాహన మనము పొందుటకు ఇతర అధ్యయనముల ద్వారా వాటిని రాబట్టవలసియున్నది. "మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు, ... కృప నుబట్టియు" 2 తిమోతి 1:9, 10; "కృపా సత్యములు యేసు ద్వారా వచ్చినవని" వారికి బోధింపబడినది (యోహాను 1:17). ప్రపంచములను, మానవులను సృజించుటలోని ఆయన ఉద్దేశమును గూర్చిన సత్యము మరియు తన ఉద్దేశమునకు తోడ్పడు టకు ఆయన ప్రస్తుత కృప, హెబ్రీ. 2:10, 11 చదువుట ద్వారా అర్థము చేసికొనవచ్చును: "ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమలద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును. పరిశుద్ధపరచువారికిని పరిశుద్ధపరచబడువారికిని అందరికి ఒక్కటేమూలము."

సృష్టిని గూర్చినదంతా, క్రీస్తులాంటి కుమారులను దేవుని నిత్యకుటుంబమునకు చేర్చుట; ఇది "క్రైస్తవ మతము"గా తెలుపబడిన తత్వజ్ఞానమును గూర్చినదో లేక మానవ జ్ఞానమును గూర్చినదో కాదు. రోమా 8:28-30; 1 కొరింథీ. 3:16-23 చూడండి. మనము బైబిలును సరిగా చదువకముందు, దేవుని ఉద్దేశమును గూర్చి ఈ "నిత్య కుటుంబ" దృక్పథము మనము కలిగి యుండవలెను. ప్రతివ్యక్తి కొరకైన ఆయన ఉద్దేశమును గూర్చి దేవుని మర్మమైయున్న జ్ఞానము; కాలము, సృష్టి ప్రారంభము కాకమునుపు దేవుని మనస్సులో ప్రారంభమయినది (1 కొరింథీ. 2:6-10). సృష్టికి ముందు దేవుని ఉద్దేశమును గూర్చిన సత్యముతో మన బైబిలు అధ్యయనము ప్రారంభించవలెను (ఎఫెసీ. 1:3-6; తీతు 1:1-3; 1 పేతురు 1:17-21). మనము మనలో పనిచేస్తున్న క్రొత్తనిబంధనను సరిగా చదువకముందు దేవుని కృపను గూర్చిన ఆయన జ్ఞానము మనకు అవసరమై యున్నది (1 కొరింథీ. 1:30, 31; హెబ్రీ. 8:10-12).

1 యోహాను 1:1లో "ఆదినుండి" అని యోహాను మాట్లాడినది, యేసు పరిచర్య ప్రారంభమును సూచిస్తుంది (యోహాను 1:29-34). 1 యోహాను 2:7, 13, 14, 18లో అతని మనస్సులో అపొ. కార్య. 2 అధ్యాయము ఉండిఉండవచ్చును. అపొ. కార్య. 2:17; 11:15; 1 కొరింథీ. 7:31; 10:11 చూడండి. 1 యోహాను 2:24లో "మొదటి నుండి" అని యోహాను ఉపయోగించినది, వారి క్రొత్తజన్మ కాలమును సూచిస్తుంది. యోహాను తన మొదటి పత్రికలో తెలిపిన బోధలు, నైతికతలపై యేసు ప్రకటనలను మన మానందించుటకు యోహాను సువార్త చదువుట మనకు సహాయకరముగా ఉంటుంది. తన సువార్తలోనుండి క్రింది పటములో జొప్పించబడిన వాటిని దయచేసి చూడండి.

**జీవవాక్యములను గూర్చిన సత్యము:**

మేము నిత్యజీవమును ప్రకటించుచున్నాము 1:1, 2; 3:15; 5:11-13, 20; **యోహాను 1:1-4, 9, 16, 17.**

పాపము లేదని చెప్పుకొనువారిలోను లేక ఇష్టపూర్వకముగా పాపమును అభ్య సించువారిలోను సత్యమునకు స్థానములేదు 1:8, 10; 2:4; 3:4, 8-10; 5:16-18. **యోహాను 1:17; 3:3-6; 5:19, 36-40; 8:31, 32; 10:36-38.**

సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది గనుక అది ఆయనయందును మీయందును సత్యమే. 2:8. **యోహాను 6:63; 7:37-39; 8:36.**

అయితే మీరు పరిశుద్ధుని వలన అభిషేకము పొందిన వారు, మీరుసత్యమును ఎరిగి యున్నారు. 2:20, 21, 27; **యోహాను 7:17; 16:12-15; 17:17.**

ఆజ్ఞాతిక్రమమే పాపము 3:4. ఆరోగ్యకరమైన మానవ దేహములను అభివృద్ధి పరచుటకు, నిర్వహించుటకు కావలసిన ప్రకృతి ధర్మాలను వైద్యులు సాధారణ ముగా ఎరిగియుంటారు.

క్రైస్తవులు జీవాత్మల ఆత్మీయ అభివృద్ధి కొరకు జీవ నియమములను ఎరుగుటకు బైబిలు చదువుతారు. నూతన నిబంధనయందలి జీవనియమమును అర్థము చేసికొననప్పుడు లేక ఒక వేళ దానిని సత్యముగా అంగీకరించనప్పుడు, ఆ స్థితిని పాపము వివరిస్తున్నది.

ఆది నుండి ఉన్న సందేశము ఇదే: మనము ఒకరినొకరము ప్రేమింపవలెను.3:11.

**క్రైస్తవులు సత్య సంబంధులని ఎలా తెలిసికొంటారు, మనము సహోదరులను ప్రేమించుట వలన 3:17-19.**

సత్యసంబంధమైన ఆత్మ, భ్రమపరచు ఆత్మ 4:1-6.

కుమారుని గూర్చి దేవుని సాక్ష్యము 5:6-12.

**క్రైస్తవ సహవాసము**

మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు మన సహవాసమయితే, తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది. 1:3, 7. **యోహాను 1:12, 13; 3:14-18; 4:13; 5:24; 6:33; 15:1-8.**

ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో ప్రేమ సంపూర్ణమవుతుంది. 2:5; 3:16, 18. **యోహాను 17:26.**

సంఘము కొరకు కీర్తన: పాపములు క్షమింపబడెను. తండ్రిని ఎరుగుము. దేవుడు మీలో నివసించును. దుష్టుని జయించియున్నారు. దృఢమైన యువకులు. 2:12-14. **యోహాను 8:36.**

నిత్యజీవపు వాగ్దానము: 2:17, 25; 5:11-13, 20. **యోహాను 4:36; 6:27, 40, 51; 11:25; 14:1-3; 17:3.**

నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడు, నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు. 2:29; 3:7, 10.

ఆయన ప్రత్యక్షమైనప్పుడు, ఆయనను పోలియుందుము. 3:2.

ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు. 4:7-5:4.

లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. 5:4. **యోహాను 16:33.**

దేవుని సమీపించుటలో మనము విశ్వాసము కలిగియున్నాము. 5:13-15.

**దేవుడు వెలుగు మరియు ప్రేమ**

మేము ప్రకటించు వర్తమానాము. 1:5. **యోహాను 1:5, 18; 3:21; 12:44-46.**

వెలుగులో నడువుము. మన పాపములను ఒప్పుకొనిన యెడల యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును. 1:7, 9. **యోహాను 14:23.**

క్రైస్తవులు పాపము చేసినట్లుయితే, మనకు ఉత్తరవాదిగా యేసు ఉన్నాడు మరియు ఆయన రక్తము మన పాపములకు శాంతికరమైయున్నది. 2:1, 2.

తన సహోదరుని ప్రేమించువాడు వెలుగులో ఉన్నవాడు, అతనియందు అభ్యంతర కారణ మేదియు లేదు. 2:10. **యోహాను 13:34, 35.**

కుమారునియందును తండ్రియందును నిలుతురు. 2:24. **యోహాను 8:12; 10:9, 11, 14, 27-29; 14:6.**

మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మన కెట్టి ప్రేమ నను గ్రహించెనో 3:1. **యోహాను 14:9-11.**

ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును, తన్ను పవిత్రునిగా చేసికొనును. 3:3.

ఆయన యందు పాపమేమియు లేదు. 3:5

మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాము. 3:14, 23. **యోహాను 5:24.**

దేవుని వివరించు ప్రేమను మనమోలా ఎరుగుతాము? 3:16; 4:7-5:4. **యోహాను 3:16.**

మన హృదయము దోషారోపణ చేయనియెడల. 3:21.

దీనివలన మనము ఆయనయందు నిలిచియున్నామనియు ఆయన మన యందున్నాడనియు తెలిసికొనుచున్నాము; ఏలయనగా ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసియున్నాడు. 4:13. **యోహాను 7:37-39.**

మరణకరము కాని పాపము కలదు. 5:17

**ఆజ్ఞలు**

మనమాయన ఆజ్ఞలు గైకొనినయెడల, ఆయనను ఎరిగియున్నాము 2:3. **యోహాను 4:23, 24; 8:47, 51.**

ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును. 2:6. **యోహాను 12:26.**

మొదటినుండి మీకున్న పూర్వపు ఆజ్ఞనే. 2:7. **యోహాను 15:9-12.**

క్రొత్త ఆజ్ఞ: అది ఆయనయందును మీయందును సత్యమే. 2:8

లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. 2:15.

మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము. 3:21-24.

విగ్రహముల జోలికి పోకుడి. 5:21.

**పాపపు చీకటి**

చీకటిలో నడిచినయెడల. 1:6. **యోహాను 8:23, 24, 34.**

పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనము మోసపుచ్చు కొందుము. 1:8.

మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల, ఆయనను అబద్ధికునిగా చేసినవార మగుదుము. 1:10.

అబద్ధికులు, క్రీస్తును తిరస్కరించువారు. 1:6; 2:4; 2:22; 4:20; 5:10. **యోహాను 8:44.**

తన సహోదరుని ద్వేషించువాడు ఇప్పటి వరకును చీకటిలోనేయున్నాడు. చీకటి అతని కన్నులకు గ్రుడ్డితనము కలుగజేసెను. తానెక్కడికి పోవుచున్నాడో అతనికి తెలియదు. 2:9-11.

దుష్టుడు. 2:13; 5:19.

లోకమును ప్రేమించుట: పాపాత్ముని కోరికలు. నేత్రాశ జీవపుడంబము. 2:15-17. **యోహాను 3:18-20; 5:29.**

బయటకు వెళ్ళిన అనేక మంది క్రీస్తు విరోధులు. చెందినవారుకారు. త్రోవ తప్పింప ప్రయత్నింతురు. 2:18, 19, 26.

పాపము చేయువాడు అపవాది సంబంధి. 3:9, 10.

విశ్వాసులైన క్రైస్తవులను లోకము ద్వేషించును. 3:13. **యోహాను 7:7; 15:18-26.**

దేవుని కుమారుని అంగీకిరంపనివాడు జీవము లేనివాడే. 5:12.

మరణకరమైన పాపము కలదు. 5:16. **యోహాను 9:31.**

క్రొత్తనిబంధనలో దేవుడు ఇవ్వజూపిన జీవనియమములను మనమెరుగక పోయినట్లయితే, క్రిందివ్వబడిన లేఖనములు అవి వ్రాయబడిన విధానములో పూర్తిగా అర్థము చేసికొనబడవు. 1 యోహాను 1:1-4; 2:5, 6, 8, 24-27; 3:4, 9, 10, 14, 18, 19, 23, 24; 4:6, 12-18; 5:3-5, 11-13, 18-20. దయచేసి క్రింది లేఖనములను ఆలోచించుము. జీవనియమములను గూర్చి గ్రహీతలు ఏమి అర్థముచేసికొనినారో వాటిని అర్థముచేసికొనుటకు ఈ లేఖనములు తరువాతి పాఠములో చర్చించ బడతాయి. యోహాను 1:1-5; రోమా 8:1, 2; గలతీ. 6:2; హెబ్రీ. 10:15-17 చూడండి.

"తిరిగి జన్మించుట," మరియు "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అను కృప సిద్ధాంతములు అర్థము కానట్లయితే, క్రింది లేఖనములు పూర్తిగా అర్థము చేసికొనబడ వీలుపడదు. 1 యోహాను 1:5-7; 2:1, 3, 10, 12-14, 19, 23, 29; 3:1, 4, 7-10, 14, 19, 20; 5:1, 4, 16; యోహాను 1:12, 13; 3:3-8, 12 మరియు రోమా 3:21-26; 4:25లోని లేఖనములు మూడవ భాగము మూడవ పాఠములో గ్రహీతలు ఏమి అర్థం చేసికొన్నారో దానిని అర్థం చేసికొనుట కొరకు చర్చించబడతాయి.

## చర్చించుట కొరకు విషయములు మరియు ప్రశ్నలు

1. పోస్టులో ఉత్తరములు పొందిన ప్రజలు తమ ఉత్తరములను ఎలా చదువుతారు? వారు అక్కడక్కడ చదువుతారా లేక ప్రారంభం నుండి చివరివరకు ఒకేసారి చదువుతారా? మౌఖిక సంభాషణకు విరుద్ధముగా ఆజ్ఞలు పొందుట కొరకు వ్రాతపూర్వక పత్రము కలిగి యుండుట లోని ప్రయోజనమేమి? పత్రిక యొక్క సంపూర్ణ సంక్షేపము యొక్క విలువ ఏమిటి?
2. యోహాను తన మొదటి పత్రిక వ్రాయుట కొరకైన ఉద్దేశమునకు సంబంధించి, జీవము యొక్క నిర్వచనముతో ప్రారంభించుటలో అతని కారణం ఏమైఉండును? పత్రిక యొక్క విలువకు అతని ప్రత్యక్ష సాక్షము ఎలా జతపరచబడుతుంది? జీవము అను అంశమునకు సత్యము ఎలా సంబంధించి ఉంటుంది?
3. నజరేయుడైన యేసు ద్వారా అందించబడిన శాంతికరమైన బలి లేకుండ క్రైస్తవుల సహవాసము ఎందుకని అసాధ్యమవుతుంది?
4. యోహాను పత్రికలు చదువుట కొరకు, మన మనస్సులో యోహాను సువార్తను గూర్చి స్పష్టమైన అవగాహన కలిగియుండుట ఎందుకని ఉపయోగకరము?
5. వెలుగు చీకటిలు రెండు భాగములు (dichotomy) గా ఎలా రూపొందుతాయి? (రెండు విరుద్ధ భాగముల కలయిక dichotomy గా వివరించబడినది). యోహాను యొక్క మొదటి పత్రిక ఉద్దేశమును నెరవేర్చుటకు అతడు ఉపయోగించిన ఈ ఉద్దేశము ఎలా పనిచేసి ఉండవచ్చును? తన మొదటి పత్రిక వ్రాయుటలో యోహాను ఉద్దేశమేమి?
6. ప్రేమ, ఆజ్ఞలను యోహాను మరల మరల ఉపయోగించినాడు. ప్రేమ దేవుని గుణము. ఒకరిని ఒకరు ప్రేమించమని క్రైస్తవులకు దేవుడు ఆజ్ఞాపించిన దానిపై ఒక ఆలోచనను ఇమ్ము. మోషే ధర్మశాస్త్ర వర్గమునకు చెందిన చట్టముగా యోహాను ఉపయోగించిన ఆజ్ఞను మనమాలో చించవలసిన అవసరం లేదు.